పట్టభద్రుల ఎమ్మెల్సీకి నాలుగు నామినేషన్లు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి మంగళవారం నలుగురు స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. దాఖలైన నామినేషన్ల వివరాలు ఇలా ఉన్నాయి. ప్రకాశం జిల్లాకు చెందిన కిరణ్ దాసరన్నమట్టె గుంట (ఇండిపెండెంట్) ప్రకాశం జిల్లాకు చెందిన మాదసి జాలారావు (ఇండిపెండెంట్), తిరుపతి జిల్లా నాయుడుపేటకు చెందిన సన్నారెడ్డి దయాకర్‌రెడ్డి (భారతీయ జనతా పార్టీ), ఎస్.జగదీశ్వరనాయుడు నామినేషన్ దాఖలు చేశారు. అలాగే ప్రకాశం జిల్లాకు చెందిన భాస్కరరావు కమ్మిశెట్టి (ఇండిపెండెంట్), తిరుపతి జిల్లా వాకాడు మండలంకు చెందిన బొట్టికాయల చంద్రశేఖర్ (ఇండిపెండెంట్) నామినేషన్ వేశారు. ఉపాధ్యాయ నియోజకవర్గం నుండి మంగళవారం ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదు.

శ్రీశ్రీ మహాప్రస్థానం సామూహిక పఠనం

ప్రజాశక్తి-తిరుపతిటౌన్

కమ్యూనిస్టు ప్రణాళిక రచించి 175 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ మార్క్సిస్ట్ ఆధ్వర్యంలో స్థానిక సిపిఎం కార్యాలయంలో శ్రీశ్రీ రచించిన మహాప్రస్థానం సామూహిక అధ్యయనం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి వి.నాగరాజు మాట్లాడుతూ శ్రీ శ్రీ సామాన్యుడి బాధలను వస్తువుగా తీసుకొని అనేక కవితలు రచించారు. అందులో ఏ దేశ చరిత్ర చూసినా ఏమున్నది గర్వ కారణం నర జాతి చరిత్ర సమస్తం పర పీడన పరాయణత్వం అంటూ ఈ కవితల్లో సమాజంలో ఒకరిని ఒకరు దోపిడీ చేయడం తప్ప చరిత్ర ఏమున్నదని ప్రశ్నించారు అదేవిధంగా కన్నీళ్లు కలకాలం ఉండవని వీటిని పోగట్టడానికి వస్తున్నాయి, వస్తున్నాయి జగన్నాథ రథచక్రాలు అన్నారు. మరో ప్రపంచం మరో ప్రపంచం పిలిచింది పదండి ముందుకు పదండి తోసుకు పోదాం పోదాం పైపైకి ఒక ఉన్నతమైన సమాజం ఉందని ఆ సమాజం కోసం అందరూ ఐక్యమై సమ సమాజ కోసం కషి చేయాలని తన కవితల ద్వారా సూచించారు. ఆయన కవితల ద్వారా సమాజాన్ని మేల్కొల్పా రన్నారు. ఈ సామూహిక పఠనం కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కందారపు మురళి, జిల్లా కమిటీ సభ్యులు సాయి లక్ష్మి, నాయకులు ఓ వెంకటరమణ, బాలసుబ్రమణ్యం, పి.హేమలత , గీతా ,పద్మ, ఉమా, బుజ్జి, జయంతి, మునిరాజ, రాధాక్రిష్ణ,వి యస్ మణ్యం తదితరులు పాల్గొన్నారు.

సామూహిక పఠన కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వి.నాగరాజు, నాయకులు కందారపు మురళి, సాయిలక్ష్మి

పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించండి

నేడు నామినేషన్ వేయనున్న బాబురెడ్డి, వెంకటేశ్వరరెడ్డి

ప్రజాశక్తి - చిత్తూరు అర్బన్

ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్స్, యువజన, కార్మికవర్గ ప్రజానీక గొంతుకగా నిలబడతామని టీచర్, పట్టభద్రుల అభ్యర్థులు పొక్కిరెడ్డి బాబురెడ్డి, మీగడ వెంకటేశ్వరరెడ్డిలు అన్నారు. మొదటి ప్రాధాన్యత ఓటు తమకు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. బుధవారం జిల్లా కేంద్రమైన చిత్తూరులో నామినేషన్ వేయనున్నట్లు వెల్లడించారు. యుటిఎఫ్ కార్యాలయంలో తాజా మాజీ ఎంఎల్‌సి విఠపు బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ పాదయాత్ర సందర్భంగా ఉద్యోగ ఉపాధ్యాయ నిరుద్యోగులకు రకరకాల వాగ్దానాలు ప్రకటించిన అప్పటి ప్రతిపక్ష నేత, నేటి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఏ ఒక్కటీ నెరవేర్చలేదన్నారు. సిపిఎస్ రద్దు చేస్తామని చెప్పినా ఇంతవరకూ అమలుకు నోచుకోలేదన్నారు. విద్యారంగ సంస్కరణల పేరుతో పాఠశాలలను కుదించడం, ఉపాధ్యాయులను తగ్గించడం చేస్తున్నారని విమర్శించారు. ఉపాధ్యాయుల సంఖ్యను తగ్గించడం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్య ఎలా వస్తుందో చెప్పాలని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఉపాధ్యాయులపై బోధనేతర కార్యక్రమాల భారాన్ని మోపుతూ మానసిక ఆందోళనకు గురిచేస్తున్నారని విమర్శించారు. మోడల్ స్కూల్స్, కేజీబీవీ, డిగ్రీ, జూనియర్ కళాశాలల అధ్యాపకుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి జనవరి నెలలో జాబుల కోసం ప్రకటన చేస్తామని చెప్పిన మాట గాలిలో కలిసిపోయిందని, జాబ్ లెస్ రాష్ట్రంగా మారిపోయిందని విమర్శించారు. ఉద్యోగాలు కల్పిస్తారని ఆశగా ఎదురు చూస్తున్న నిరుద్యోగులను నిరాశకు గురి చేశారన్నారు. కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేస్తానని చెప్పిన హామీ ఏమైందని విమర్శించారు. కేజీబీవీ టీచర్లకు రెగ్యులర్ పోస్టులు కేటాయించి మినిమం టైం స్కేల్ ఇవ్వాల్సి ఉండగా అలా చేయకుండా అరాకొర జీతాలు పెంచి ఆనందపడండి అనడం శోచనీయం అన్నారు. డిగ్రీ కాలేజీలలో పనిచేస్తున్న అధ్యాపకులు వెయ్యి మంది కొన్ని దశాబ్దాలుగా పనిచేస్తున్న నేటికీ వారికి నెలకు కేవలం రూ.14400 చెల్లించడము వారి శ్రమను దోచుకోవడమే అన్నారు.

కేజీబీవీ టీచర్లతో పాటు నియమించబడిన సి. ఆర్. పి, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, ఎంఐఎస్ కోఆర్డినేటర్ల వంటి ఎస్ ఎస్ ఏ ఆధ్వర్యంలో పనిచేసే ఒప్పంద ఉద్యోగుల జీతాలు పెంచకపోవడం గర్హనీయమన్నారు. సచివాలయాలలో పనిచేసే ఉద్యోగులను రెండు సంవత్సరాల సర్వీసు పూర్తయిన వెంటనే రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వము కొంతమందిని పరీక్షలు పాస్ అయ్యి మూడు సంవత్సరాల కాలము కావస్తున్న రెగ్యులర్ చేయక పోవడం అన్యాయం అన్నారు. మునిసిపల్ రంగంలో అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు కొన్ని మున్సిపాలిటీలలో కనీస వేతనాలు అమలు చేయడం లేదు అన్నారు. ఇలా ఉద్యోగులు, ఉపాధ్యాయులు, నిరుద్యోగులు కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులు, అసంఘటిత రంగ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కొరకు పిడిఎఫ్ తరఫున శాసనమండలిలో గళం వినిపిస్తాం అన్నారు. మేధావులు, గ్రాడ్యుయేట్లు విచక్షణతో ఆలోచించి తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.

యుటిఎఫ్ కార్యాలయంలో పిడిఎఫ్ అభ్యర్థులు బాబురెడ్డి, వెంకటేశ్వరరెడ్డి

ముక్కంటి సన్నిధిలో...

మంగ్లీకి ఒక'లా'... మీడియాకి మరో'లా'..!

షూటింగ్‌లకు అనుమతిపై విమర్శల పర్వం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

దక్షిణ కైలాసంగా పేరుగాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయం అధికారుల అనాలోచిత నిర్ణయాలతో వివాదాలకు కేంద్రంగా మారుతోంది. శ్రీకాళహస్తీశ్వరాలయంలో గతంలో అసెంబ్లీ రౌడీ, సాంబ, మేడం లాంటి సినిమా షూటింగ్‌లను చిత్రీకరించారు. అయితే భక్తుల మనోభావాలు దెబ్బతింటాయంటూ అప్పట్లో తీవ్ర విమర్శలు ఎదుర్కోవడంతో గత 20 సంవత్సరాలుగా ఆలయంలో ఫోటోలు, షూటింగ్‌లు నిషేధించారు. గతంలో పనిచేస్తున్న ఆలయ ఈవోలు నిక్కచ్చిగా వ్యవహరించారు. అయితే ప్రస్తుత ఈవో సాగర్ బాబుకు ఏమైందో తెలియడం లేదు గానీ ప్రముఖ ఫోక్ సింగర్ మంగ్లీ షూటింగ్‌కు అనుమతి ఇవ్వడంపై తీవ్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. అర్ధరాత్రి వరకు ఆలయంలో షూటింగ్ జరగడం గమనార్హం. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు ఎవరూ ఫోన్లతో వీడియోలు, ఫోటోలు తీయరాదని నిషేధించారు. కొంతమంది దళారులు, నాయకులు మాత్రం దర్జాగా స్వామి అమ్మవార్ల ఆలయంలో అంతరాలయం వరకు వెళ్తున్న పట్టించుకునే దిక్కే లేదు. వీరిని ఆపే దమ్ము , ధైర్యం గాని సెక్యూరిటీ సిబ్బందికి గాని, ఆలయ సిబ్బందికి గాని లేదు. దీంతో ఆలయంలో ఎవరి రాజ్యం వారిది. మీడియాని కట్టడి చేసిన అధికారులు, ప్రముఖ సింగర్ మంగ్లీ షూటింగ్‌కు అనుమతి ఇవ్వడంపై భక్తులు తీవ్ర విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. ఇక యదేచ్ఛగా యూట్యూబ్ ఛానళ్లకు, సినిమా షూటింగ్‌లకూ ఇలానే పర్మిషన్ ఇస్తారా? అంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు. ఆలయంలో జరిగే అవకతవకలను మీడియా మిత్రులు బయట పెడతారని భయంతోనే, కొంతమంది నాయకుల ఆదేశాలతోనే అధికారులు ఇష్టరాజ్యంగాలా వ్యవహరిస్తున్నారని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఆలయ పరిపాలన అధికారి కనుసనల్లోనే పరిపాలన జరుగుతుంటుంది. ఆలయ పాలకమండలి నిర్ణయాలు, సలహాలు మాత్రమే ఇస్తారు. వీటిని అమలు చేయాల్సింది అధికార యంత్రాంగమే. ప్రభుత్వాలు మారుతూ ఉంటాయి, కొత్త ప్రభుత్వాలు వస్తూ ఉంటాయి... నిబంధనలు పక్కనబెట్టి పాలకులు చెప్పినట్లు ఆలయ అధికారులు తల ఊపితే ఎవరైనా శివయ్య దగ్గర మూల్యం చెల్లించుకోవాల్సిందే.

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించాలి : కలెక్టర్

ప్రజాశక్తి-తిరుపతి టౌన్

ప్రకాశం - నెల్లూరు - చిత్తూరు పట్టభద్రులు, ఉపాధ్యాయ, స్థానిక సంస్థల శాసనమండలి ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని చర్యలు చేపట్టాలని శాసన మండలి ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎం.హరి నారాయణన్ మంగళవారం సాయంత్రం చిత్తూరు కలెక్టర్ కార్యాలయం నుండి ప్రకాశం, బాపట్ల, నెల్లూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాల ఎన్నికల అధికారులు కలెక్టర్, జే.సి. లు, డి.ఆర్.ఓ. లు, ఆర్.డి.ఓలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. తిరుపతి నుండి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కె.వెంకటరమణా రెడ్డి, జే సి డి కే బాలాజీ, డి.ఆర్.ఓ. శ్రీనివాసరావు, ఆర్.డి.ఓ.లు కనకనరసా రెడ్డి, చంద్రముని రణాల్, రామారావు, కిరణ్ కుమార్, రిటైర్డ్ జే.సి. చంద్రమౌళి, ఎస్డిసి శ్రీనివాసులు, చెన్నయ్య తదితర అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి మాట్లాడుతూ శాసన మండలి పట్టభద్రుల, ఉపాధ్యాయ , స్థానిక సంస్థల మండలి ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని విధాల ప్రణాళికా బద్ధంగా పోలింగ్ స్టేషన్ లు, పోలింగ్ విధులు కేటాయించబడిన సిబ్బంది ఎంపిక, మార్కడ్ ఓటర్ల జాబితా తయారీ తదితర ఎన్నికల ప్రక్రియను చేపట్టాలని, జిల్లా రెవిన్యూ అధికారులను అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులుగా గెజిట్ నోటిఫై చేసినందున పూర్తి భాధ్యతతో సంబంధిత ఆర్.డి.ఓ లను సమన్వయం చేసుకొని ముందుకెళ్లాలని కోరారు. జిల్లా కలెక్టరేట్ లో ఎన్నికల హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని, కంప్లైంట్ రిజిస్టర్ ఉండాలని సూచించారు.కలెక్టర్, జే సి సంబంధిత అధికారులతో మాట్లాడుతూ డి.ఆర్.ఓ. లు, ఆర్.డి.ఓ. లు ఎన్నికల ప్రక్రియలో పాల్గొంటున్న అధికారులు రెప్రెజెంటేషన్ ఆఫ్ పీపుల్ యాక్ట్ నిబంధనలను అర్థం చేసుకుని విధులు నిర్వర్తించాలని సూచించారు. సెక్టోరియల్ అధికారులు వారికి కేటాయించిన రూటు, పోలింగ్ స్టేషన్ లను ముందస్తుగా పరిశీలించాలన్నారు. పోలింగ్ స్టేషన్లలో వెబ్ క్యాస్టింగ్ ఏర్పాటు, బయట వీడియోగ్రఫీ కు చర్యలు చేపడుతున్నామని అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలు చేయాలనీ తెలిపారు. ఎన్నికల విధులు కేటాయించిన అధికారులకు, సిబ్బందికి మార్చి 1, 9 తేదీలలో రెండు సార్లు శిక్షణ ఇవ్వాలని ఈ శిక్షణ బాధ్యతలు రిటైర్డ్ జె.సి. వి.ఆర్. చంద్రమౌళి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కోదండ రామి రెడ్డి పూర్తి స్థాయిలో అవగాహన కలిగేలా శిక్షణ ఉండాలని సూచించారు. బ్యాలెట్ బాక్సులను మరో సారి పరిశీలించి సక్రమంగా ఉండేలా చూడాలని అన్నారు. జిల్లాలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి వాటికి అనుగుణంగా ఆర్డీఓ లు సంబంధిత డిఎస్పీ లతో కలిసి బందోబస్తు ప్రణాళిక పకడ్బందీగా అమలు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని సూచించారు.

ముస్లింల ఆర్థికాభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక

● ఇస్లామిక్ బ్యాంకులు ఏర్పాటు చేస్తాం ● బీడీ కార్మికులను ఆదుకుంటాం ● 'యువగళం'లో నారా లోకేష్ హామీ

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

టీడీపీ అధికారంలోకి వస్తే ముస్లింల ఆర్థికాభివద్ధికి ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేస్తామని ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చారు. 'యువగళం' పాదయాత్రలో భాగంగా 23వ రోజైన మంగళవారం ఉదయం శ్రీకాళహస్తి పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీ వద్ద ముస్లింలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లింల సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ముస్లిం నేతలు, మహిళలు అడిగిన ప్రశ్నలకు సావధానంగా సమాధానం ఇచ్చారు. అనంతరం నారా లోకేష్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ముస్లిం మైనారిటీల సంక్షేమం కోసం ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తామన్నారు. ముస్లింలను ఆర్థికంగా అభివద్ధి చేయడానికి ఇస్లామిక్ బ్యాంకులు ఏర్పాటు చేస్తామన్నారు. శ్రీకాళహస్తిలో బీడీ కార్మికులు పడుతున్న సమస్యలను తాను స్వయంగా తెలుసుకున్నాననీ, వారిని ఆర్థికంగా ఆదుకోవడానికి, సంక్షేమ పథకాలు అందజేయడానికి తాము కట్టుబడి ఉంటామన్నారు. బీడీ కార్మికుల సంక్షేమానికి పెద్దపీట వేస్తామన్నారు. బీడీ కార్మికులకు పింఛన్లు అందించడానికి ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తున్నామన్నారు. దుల్హన్ పథకం తిరిగి ప్రారంభిస్తామన్నారు. రంజాన్ తోఫాతో పాటు టీడీపీ ప్రభుత్వ హయాంలో చంద్రబాబు నాయుడు అమలు చేసిన 15 పథకాలను ముస్లింలకు అందించేలా చర్యలు తీసుకుంటామని నారా లోకేష్ హామీ ఇచ్చారు. తిరుపతి పార్లమెంటు పరిధిలో ముస్లిం పిల్లల కోసం ప్రత్యేకంగా గురుకుల ఉర్దూ పాఠశాలలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. మసీదులు, షాదీఖానాల నిర్మాణం టీడీపీ హయాంలో మాత్రమే జరిగాయన్నారు. ఏపీలో ఉర్దూ యూనివర్శిటీ, ఉర్దూ టీచర్ల నియామకం కోసం ప్రత్యేక డీయస్సీ నిర్వహించిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కిందన్నారు. పార్లమెంటు యూనిట్ గా చేసుకుని ముస్లింల కోసం మహిళా కళాశాల నిర్మిస్తామన్నారు. వైసీపీ పాలనలో ముస్లింలకు తీరని అన్యాయం జరుగుతోందన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే ముస్లిం సంక్షేమానికి కట్టుబడి ఉంటుందన్నారు. ముస్లింలకు చట్ట సభల్లో ప్రత్యేక స్థానం కల్పిస్తున్న ఘనత టీడీపీదే అన్నారు. ఈ సాంప్రదాయం కొనసాగిస్తామన్నారు. అవసరమైతే కేంద్రంతో పోరాటానికి తమ ఎంపీలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ఇప్పటికే సీఏ ఏ, ఎన్ ఆర్సీ చట్టాల రద్దు కోసం టీడీపీ పోరాటం చేసిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ టీడీపీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు మౌలానా ముస్తాక్ అహ్మద్, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యనిర్వహ కార్యదర్శి షాకీర్ ఆలీ, తిరుపతి పార్లమెంట్ ముస్లిం మైనారిటీ సెల్ అధ్యక్షులు జలీల్ ఖాన్, పార్లమెంట్ కార్యదర్శి జిలానీ భాషా, శ్రీకాళహస్తి పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి షఫీ, పట్టణ ప్రధాన కార్యదర్శి కరీం, మైనార్టీ సెల్ పార్లమెంట్ కార్యదర్శులు మస్తాన్, ఖలీల్ భాషా, అస్మత్, మాజీ కౌన్సిలర్ బషీర్, పట్టణ టౌన్ బ్యాంకు మాజీ వైస్ చైర్మన్ ఖాదర్ బాషా, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సి ఎస్ మస్తాన్, చాన్ బాషా, వీఎంసి మస్తాన్, బషీర్, సునీమా, మీర్జా, తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీలతో మాట్లాడుతున్న నారా లోకేష్

తిరుపతి ఆవిర్భావ దినాన్ని వేడుకగా జరుపుకుందాం : ఎంఎల్ఎ

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

ఈనెల 24న తిరుపతి ఆవిర్భావ దినోత్సవాన్ని వైభవంగా జరుపుకుందామని తిరుపతి ఎంఎల్ఎ భూమన కరుణాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం మీడియా సమావేశంలో మేయర్ డాక్టర్ శిరీష, మానవ వికాస వేదిక కన్వీనర్లు శైలకుమార్, సాకం నాగరాజు, డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ, మున్సిపల్ స్టాండింగ్ కమిటి సభ్యులు ఎస్కె బాబుతో కలిసి మాట్లాడారు. పుట్టినరోజు జరుపుకోవడం అనేది మనిషికే కాదని, నగరానికీ అవసరమన్నారు. సౌమ్యనామ సంవత్సరం పాల్గుణ పౌర్ణమీ, ఉత్తరా నక్షత్ర సోమవారం ఫిబ్రవరి 24వ తేది 1130 వ సంవత్సరం తిరుపతి నగరం ఆవిర్భవించిందన్నారు. భగవద్ రామానుజాచార్యుల వారు తిరుపతిలో ఆరోజున శ్రీ గోవిందరాజస్వామి వారిని ప్రతిష్ఠించి, కైంకర్య నిర్వహణ కార్యక్రమాలు రూపొందించి, నాలుగు మాడవీధుల నిర్మాణం ప్రారంభించారని, అదే మన నగర జన్మదిన విశిష్టతన్నారు. రామానుజుల రాక పూర్వం తిరుపతి పట్టణం లేదని, శ్రీవారి ఉత్సవాలన్ని తిరుచానూరులోనే జరిగేవన్నారు. తొలుత గోవిందరాజ పట్టణంగా, తరువాత రామానుజపురంగా పిలిచేవారని, 13వ శతాబ్దపు ప్రారంభంనుంచి తిరుపతిగా పిలుస్తున్నట్లు భూమన వివరించారు. అనంతరం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు రామస్వామి వెంకటేశ్వర్లు, నరసింహాచారి, మునిసిపల్ కో ఆప్షన్ సభ్యులు వెంకటరెడ్డి, ఉదయ్ వంశీ, తొండమనాటి వెంకటేష్ రెడ్డి, వెంకటేష్ రాయల్, చంద్రారెడ్డి, శ్రీసిటి మేనేజర్ రామచంద్రా రెడ్డి పాల్గొన్నారు.

కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న భూమన కరుణాకర్‌రెడ్డి, డాక్టర్ శిరీష

24న తిరుపతిలో లోకేష్ 'యువగళం'

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సుగుణమ్మ

తిరుపతి టౌన్ : టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ఈనెల 24న తిరుపతిలోకి రానుంది. దీన్ని టిడిపి శ్రేణులు విజయవంతం చేయాలని మాజీ ఎంఎల్ఎ సుగుణమ్మ పిలుపునిచ్చారు. మంగళవారం విలేకరులతో ఆమె మాట్లాడుతూ ఈనెల 24న తిరుపతి నియోజకవర్గం లోనికి చేరుకుని రాత్రి తిరుపతిలో బస చేస్తారన్నారు. 25న రేణిగుంట రోడ్డులోని అంకుర ఆస్పత్రి వద్ద నుండి లోకేష్ పాదయాత్ర ప్రారంభించి హోటల్ బ్లిస్, ఆర్టీసీ బస్టాండ్, రైల్వేస్టేషన్, కర్నాలవీధి, కృష్ణాపురం ఠాణా, ఎన్టీఆర్ విగ్రహం వద్దకు చేరుకుంటారని చెప్పారు. తిరుచానూరు రోడ్డులోని శిల్పారామం వద్ద చంద్రగిరి నియోజకవర్గంలో చేరుకుంటుందని తెలిపారు. ఈ సమావేశంలో టిడిపి ఇన్‌ఛార్జి సురేంద్రబాబు, నాయకులు పులిగోరు మురళీకృష్ణారెడ్డి, మబ్బు దేవనారాయణరెడ్డి, టిడిపి కార్పొరేటర్ ఆర్సీ మునికృష్ణ, నగర అధ్యక్ష కార్యదర్శులు చిన్నబాబు, మహేష్‌యాదవ్, పుష్పావతి, దంపూరి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలి : మాజీ ఎంఎల్ఎ

టిడిపి కార్యాలయాలపై జరుగుతున్న దాడులపై తక్షణమే ఆంధ్రప్రదేశ్ గవర్నర్ జోక్యం చేసుకుని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని టిడిపి మాజీ ఎంఎల్ఎ సుగుణమ్మ డిమాండ్ చేశారు. విలేకరులతో ఆమె మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి కక్షపూరితంగా వ్యవహరిస్తోందన్నారు.

7న వాచ్‌లు, మొబైల్ ఫోన్లు 'ఈ'వేలం

తిరుపతి సిటి : తిరుమల శ్రీవారి ఆలయంతో పాటు ఇతర అనుబంధ ఆలయాలలో హుండీ ద్వారా భక్తులు కానుకగా సమర్పించిన వాచిలు , మొబైల్ ఫోన్లను మార్చి 7వ తేదీ రాష్ట్ర ప్రభుత్వ కొనుగోలు పోర్టల్ ద్వారా ఈ- వేలం వేయనున్నారు. ఇందులో టైటాన్, క్యాషియో, టైమెక్స్, ఆల్విన్, సొనాట, టైమ్‌వెల్, ఫాస్ట్‌ట్రాక్ కంపెనీల వాచి లున్నాయి . ఆదేవిధంగా వివో, నోకియా, కార్బన్, సాంసన్, మోటోరోలా, ఒప్పో కంపెనీల మొబైల్ ఫోన్లు వున్నాయి. కొత్తవి/ఉపయోగించిన/పాక్షికంగా దెబ్బతిన్న వాచిలు మొత్తం 22 లాట్లు, మొబైల్ ఫోన్లు 18 లాట్లు ఈ-వేలంలో ఉంచారు. ఇతర వివరాలకు తిరుపతిలోని టీటీడీ మార్కెటింగ్ కార్యాలయాన్ని 0877-2264429 సంప్రదించాలని కోరారు.

శ్రీవారి సేవలో ప్రముఖులు

ప్రజాశక్తి-తిరుమల: తిరుమల శ్రీవారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు.మంగళవారం వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో రాష్ట్ర హెూంశాఖ మంత్రి తానేటి వనిత, క్రికెటర్ సూర్య కుమార్ యాదవ్, జైపూర్ ప్రిన్సెస్ ఎంపి దియా కుమారి, నరసరావు పేట ఎంపి శ్రీ కష్ణదేవరాయలు స్వామివారి సేవలో పాల్గొన్నారు. ఆలయ అధికారులు వారికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేసి శ్రీవారి తీర్థప్రసాదాలను వారికి అందజేశారు.

వ్యభిచార గృహం నిర్వహిస్తున్న...

మహిళా ఎస్ఐపై కేసు నమోదు

ప్రజాశక్తి-తిరుపతి సిటి

తిరుపతి వ్యభిచార కూపంలో మహిళా ఎస్ఐ నిర్వాకం చర్చనీయాంశంగా మారింది. నిరంతరం ప్రజలను రక్షించి. మీకు మేమున్నాం అంటూ భరోసా కల్పించాల్సిన పోలీసులు పెడదారి పడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో ఆశయాలతో దిక చట్టంతో పాటుగా దిశ పోలీసు స్టేషన్‌ను ఏర్పాటు చేసింది. వీటిని రక్షించాల్సిన మహిళా పోలీసు సాటి మహిళలతో వ్యభిచారం నిర్వహిస్తూ పోలీసులకు పట్టుబడిన సంఘటన సోమవారం రాత్రి చోటు చేసుకుంది. వ్యభిచార గహం నడిపిస్తూ పోలీసులకే షాక్ ఇచ్చిన మహిళా ఎస్ఐపై కేసు నమోదు చేసి తిరుపతి ఎంఆర్ పల్లి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. వివరాల్లోకి వెళ్లితే..

ఆధ్యాత్మిక నగరంగా ప్రసిద్ధిచెందిన తిరుపతి నగరంలతో వ్యభిచార కూపాలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయి. ఎన్నిసార్లు పోలీసులు. దాడులు చేసినా, శిక్షలు విధించినా ఏదో ఒక మూల వ్యభిచార గృహాలు పుట్టగొడుగులుగా వెలుస్తూనే ఉన్నాయి. తాజాగా తిరుపతి నగరంలో సోమవారం రాత్రి చోటు చేసుకున్న సంఘటన ఇందుకొక్క ఉదాహరణ. ముత్యాలరెడ్డిపల్లి సిఐ సురేంద్రనాభిరెడ్డి సమీక్షంలో వారికి అందిన రహస్య సమాచారం ప్రకారం అవిలాల పంచాయల్లోని ధనలక్ష్మీనగర్ లోని ఓ వ్యభిచార గహంపై సోమవారం రాత్రి ఆకస్మిక దాడులు చేశారు. అక్కడ మహిళచేత వ్యభిచారం నిర్వహిస్తున్న అదే స్టేషన్లో పనిచేసే ఓ మహిళా ఎస్ఐ తల్లి, తమ్ముడు పోలీసులకు పట్టుపడ్డారు. వీరితో పాటు ఒక విటుడు, ఇద్దరు మహిళలను పట్టుకున్నారు. అధిక మొత్తంలో డబ్బులకు అలవాటు పడిన మహిళా ఎస్ఐ కుటుంబం కొన్ని సంవత్సరాలుగా తిరుపతి కేంద్రంగా గుట్టుచప్పుడు కాకుండా వ్యభిచార గహాలను నడిపిస్తున్నారు. మహిళా ఎస్ఐ పని చేసే స్టేషన్ పరిధినే వారు వ్యాపారానికి అనువైన.ప్రదేశాలుగా ఎంచుకున్నారు. గతంలో ఇదే మహిళా ఎస్ ఐ తిరుచానూరు పోలీసు స్టేషన్లో విధులు నిర్వహించే సమయంలో పద్మావతిపురం సమీపంలో ఇళ్లు అద్దెకు తీసుకుని ఆమె కుటుంబం వ్యభిచారం నిర్వహించేవారు. అనంతరం ఆమెకు తిరుచానూరు నుంచి ఎంఆర్ పల్లి పోలీసు స్టేషన్కు బదిలీ కావడంతో ఆమె కుటుంబ సభ్యులు కూడా మకాం మార్చారు. ఎంఆర్ పల్లి పోలీసు స్టేషన్ పరిధిలో ఉండే ధనలక్ష్మీనగర్లో ఓ ఇంటిని అద్దెకు తీసుకుని, ఆ ఇంటిలోనే వారు వ్యవభిచారం నిర్వహించేవారు. తెలంగాణ, కర్నూలు, అనంతపురం, నెల్లూరు ఇతర ప్రాంతాల నుంచి మహిళలను తీసుకొచ్చి ఇక్కడ గుట్టుచప్పుడు కాకుండా వ్యభిచారం నిర్వహిస్తుండడం గమనార్హం. ఏడాది క్రితం ఆ మహిళా ఎస్ఐకు వివాహం కావడంతో ప్రస్తుతం ఆమె తన భర్తతో కలిసి వేరే ప్రాంతంలో కాపురం ఉంటోంది. వ్యభిచార గహంపై పోలీసులు దాడి చేసిన సమయంలో ఆమె తల్లి, తమ్ముడు, ఇద్దరు మహిళలు, ఒక విటుడు పోలీసులకు పట్టుబడ్డారు. వారిపై పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు. వ్యభిచార గహ నిర్వాహణపై మహిళా పోలీసు పాత్రపైన జిల్లా ఎస్పి విచారణకు ఆదేశించినట్లు సమాచారం. ఏది ఏమైన చట్టాన్ని కాపాడాల్సిన పోలీసులు అది ఓ మహిళా ఎస్ఐ, వారి కుటుంబం సాటి మహిళల చేత వారి వ్యభిచారం నిర్వహించడం పలువుర్ని విస్మయానికి గురి చేసింది.

చోరీలకు పాల్పడిన నలుగురు అరెస్టు

ప్రజాశక్తి- తిరుపతి సిటీ

తిరుపతి పరిధిలో గత కొంత కాలంగా పలు చోరీలకు పాల్పడిన నలుగురు నిందితులను అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి 13 లక్షల రూపాయల సొత్తు స్వాధీనం చేసుకున్నట్లు క్రైం ఎఎస్పి విమలకుమారి తెలిపారు. స్థానిక తిరుపతి క్రైం పోలీసు స్టేషన్లో మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ గత 3 నెలలుగా తిరుపతి పరిసరాల్లో వరుసగా జరుగుతున్న చోరీలపై ఎస్పి పరమేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు క్రైమ్ డిఎస్పి సురేష్ పర్యవేక్షణలో క్రైమ్ పోలీసులు నిఘా వేశారన్నారు. మంగళవారం ఉదయం తిరుపతి-చెర్లోపల్లి బైపాస్ రోడ్డులోని భారతీయ విద్యాభవన్ రోడ్డు టర్నింగ్ వద్ద పాత నేరస్తుడైన షేక్ సంపత్, బాల నేరస్తుడైన స్వాతి, సత్య, జగదీష్ ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారని తెలిపారు. వారి వద్ద నుంచి పోలీసులు 225 గ్రాముల బంగారు. 500 గ్రాముల వెండి నగలు, 90వేల రూపాయలు విలువ చేసే మోటారు సైకిల్, 30వేల రూపాయలు నగదు మొత్తం 13,25000 రూపాయలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీరిలో ఇద్దరు మైనర్లు కావడంతో వారిని జువైనల్ హోంకు తరలించామని, మరో ఇద్దర్ని రిమాండుకు తరలించినట్లు వెల్లడించారు. నిందితుల అరెస్టు, సొత్తు స్వాధీనంలో సహకరించిన పోలీసు సిబ్బందిని ఆమె అభినందించారు. ఈ సమావేశంలో డిఎస్పీ సిహెచ్ సురేష్, సిఐలు చల్లని దొర. బివి.శ్రీనివాసులు పాల్గొన్నారు.

ప్రశ్నించే గొంతులను 'మండలి'కి పంపండి: షేక్‌సాబ్జి

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

చట్టసభల్లో సమస్యలపై ప్రశ్నించే తూర్పు, రాయలసీమ పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలని ఉభయగోదావరి జిల్లాల ఎమ్మెల్సీ షేక్‌సాబ్జీ అన్నారు. మంగళవారం సిఐటియు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో పిడిఎఫ్ తరపున ఐదుగురు ఎమ్మెల్సీలు పోటీలో ఉన్నారని, ఇందులో పట్టభద్రులు, ఉపాధ్యాయ నియోజకవర్గాల నుంచి పోటీ చేస్తున్న ఎమ్మెల్సీలను గెలిపించాలని కోరారు. ప్రజా సమస్యలతో పాటు ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, మహిళా సమస్యల కోసం పిడిఎఫ్ ఎమ్మెల్సీలు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తారని చెప్పారు. రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ పిడిఎఫ్ ఎమ్మెల్సీలు ప్రజల పక్షాన నిలబడి చట్టసభలో ప్రశ్నిస్తున్నారని చెప్పారు. పిడిఎఫ్ ఎమ్మెల్సీలు గెలుపు కోసం 250 సంఘాలు బలపరుస్తున్నాయని గుర్తు చేశారు సిపిఎస్ రద్దుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడం శోచనీయమన్నారు. కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయలేదని తెలిపారు ఉద్యోగులకు డిఎలు సకాలంలో చెల్లించడం లేదని పేర్కొన్నారు ఉద్యోగ ఉపాధ్యాయులు దాచుకున్న పిఎఫ్ సొమ్మును ప్రభుత్వం వాడుకోవడం దారుణమన్నారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీలను భర్తీ చేయకపోవడం వల్ల నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉందన్నారు. ఆర్‌జెడి ప్రతాప్‌రెడ్డిపై తక్షణమే చర్యలు తీసుకోని, ఆయను వెనక్కు పంపాలని కోరారు. లేదంటే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ జయచంద్ర, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మాదవ్ పాల్గొన్నారు.

పూణెలో పరాగ్ డెయిరీ సందర్శన

ప్రజాశక్తి-క్యాంపస్: దేశీయ గో జాతులను అభివృద్ధి చేసి తిరుమలలో శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయానికి రోజువారి అవసరమయ్యే పాలు, పెరుగు, నెయ్యి సొంతంగా తయారు చేసుకోవడానికి కార్యాచరణకు దిగిన టీటీడీ దేశంలోని అత్యుత్తమ దేశీయ గోశాలలు, డెయిరీల పనితీరును పరిశీలిస్తోంది. ఇందులో భాగంగా జేఈవో సదా భార్గవి నేతత్వంలో చీఫ్ ఇంజినీర్ నాగేశ్వరరావు, గోశాల డైరెక్టర్ డాక్టర్ హరనాథరెడ్డి, పశువైద్య విశ్వవిద్యాలయం విస్తరణ సంచాలకులు డాక్టర్ వెంకటనాయుడు బందం మంగళవారం సాయంత్రం పూణెకు సమీపంలోని మంచార్ లో పర్యటించింది. ఆ గ్రామంలో ఉన్న పరాగ్ డెయిరీకి చెందిన భాగ్యలక్ష్మి డెయిరీ ఫామ్‌ను పరిశీలించారు. గో జాతులతో అత్యధిక పాల ఉత్పత్తికి అనుసరిస్తున్న విధానాలను క్షేత్ర స్థాయిలో తెలుసుకున్నారు. సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి తక్కువ సిబ్బందితో మంచి ఫలితాలు సాధిస్తున్న తీరును అధికారుల బందం అధ్యయనం చేసింది. యంత్రాల సాయంతో గోవులకు కష్టం లేకుండా ఒకే సారి 50 గోవుల నుంచి సులువుగా పాలు పితికే విధానాన్ని పరిశీలించి అక్కడి అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. డెయిరీ నిర్వహణ, సాంకేతిక వ్యవస్థ, ఖర్చు తదితర వివరాలన్నింటితో తమకు ఒక నివేదిక అందించాలని జేఈవో సదా భార్గవి భాగ్యలక్ష్మి డెయిరీ యాజమాన్యాన్ని కోరారు.

చిరువ్యాపారుల మహాసభలు జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-సత్యవేడు: వచ్చేనెల 3,4 తేదీలతో తిరుపతి జిల్లా వీధి విక్రయదారుల మహాసభలు గూడూరులో జరుగుతాయని చిరు వ్యాపారులు పాల్గొని జయప్రదం చేయాలని ఏఐటీయూసీ సత్యవేడు నియోజకవర్గ కార్యదర్శి చిన్నిరాజ్ పిలుపునిచ్చారు. మహాసభలకు సంబంధించిన గోడ పత్రికలను సత్యవేడులో ఆవిష్కరించారు. సత్యవేడు మండల ఏఐటీయూసీ నాయకులు మురళీకృష్ణమూర్తి, చిరు వ్యాపారుల సంఘం నాయకులు తరుణ్, కుమార్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

ధనంజయరెడ్డిని కలిసిన వెందోటి

ప్రజాశక్తి-బాలాయపల్లి : వైసీపీ సీనియర్ నాయకుడు మెట్టకు ధనంజయ రెడ్డిని జయంపు సహకార సంఘం అధ్యక్షుడు, వైసీపీ నాయకుడు వెందోటి కార్తీక్‌రెడ్డి వెంకటగిరి నేదురుమల్లి బంగ్లాలో మంగళవారం కలిశారు. నాయకులు కోటంబేడు వెంకటరెడ్డి, గోపాల్ యాదవ్, వెంకటగిరి పోలేరమ్మ గుడి మాజీ ఛైర్మన్ పులి ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

కల్లుగీత సొసైటీ అధ్యక్షుడిగా వెంకటేష్‌గౌడ్

ప్రజాశక్తి-బాలాయపల్లి: మండలంలోని పిగిలాం కొత్తపాలెం గ్రామంలో మంగళవారం జరిగిన కల్లుగీత కార్మికుల సహకార సంఘం ఎన్నికల్లో నియోజకవర్గ తెలుగు యువత అధికార ప్రతినిధి తాళ్ల వెంకటేష్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన గౌడ, గీత కార్మిక పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో శ్రీనివాసులు, ముత్యాలయ్య, వెంపులూరు పరంధామయ్య, పర్చూరు పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్యపరీక్షలు

ప్రజాశక్తి-కోట: కోటలోని బీసీ గురుకుల పాఠశాలలో రజక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కనుపూరు జగదీష్ ఆధ్వర్యంలో మంగళవారం శ్రీదర్శిని హాస్పిటల్ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, డాక్టర్ కిషోర్ సుమారు 80 మంది విద్యార్థులకు ఉచితంగా చర్మ వ్యాధులు, ఇతర ఆరోగ్య సమస్యలకు పరీక్షించి మందులను ఉచితంగా పంపిణీ చేశారు. విద్యార్థులు ఆరోగ్యంపై జాగ్రత్తలు పాటించాలని సూచనలు చేశారు. కార్యక్రమంలో సిబ్బంది సుభాషిణి, బీసీ గురుకుల వైస్ ప్రిన్సిపల్ రాజేశ్వరి పాల్గొన్నారు.

బీసీల జనాభా మేరకు సీట్లు కేటాయించాలి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి నేటి వరకు కొన్ని వర్గాలకు చెందిన వారే రాజ్యాంగ అధికారాన్ని, స్వాతంత్ర్య ఫలాలను అనుభవిస్తున్నారని, వ్యవస్థ నిర్మాణంలో కీలకమైన బీసీలను నేటికీ అణగదొక్కే ప్రయత్నాలు జరుగుతున్నాయని అఖిల భారతీయ యాదవ మహాసభ జాతీయ ఉపాధ్యక్షులు అన్నా రామచంద్రయ్య యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం తిరుపతి కరకంబాడి మార్గంలోని ఓ ప్రైవేటు హోటల్లో అఖిల భారతీయ యాదవ మహాసభ జాతీయ ప్రతినిధుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ప్రతినిధులతో పాటు అండమాన్ నికోబార్ దీవులకు చెందిన ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన అన్నా రామచంద్రయ్య మాట్లాడుతూ మనువాదంతో బీసీలను విద్యకు దూరం చేసి రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా అట్టడుగు స్థాయికి దిగజారేలా ప్రయత్నాలు నేటికీ జరుగుతూనే ఉన్నాయన్నారు. రాజకీయ అధికారంలో యాదవులు భాగస్వామ్యం కావాలన్నారు. 139 బీసీ కులాల్లో సంచార జాతులకు చెందిన దాదాపు 90 కులాలకు చెందిన వారు నేటికీ చట్టసభల్లో అడుగు పెట్టలేదంటే బీసీలు భారతదేశంలో ఏ విధంగా అనచివేతకు గురవుతున్నారో తేటతెల్లమవుతోందన్నారు. ఎన్టీ రామారావు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం టిడిపి పార్టీని ఏర్పాటు చేస్తే నేడు బలిజ, కమ్మ సామాజిక వర్గానికి చెందినవారు ఆధిక్యమై బీసీల ప్రాముఖ్యాన్ని తగ్గించారన్నారు. 2024 ఎన్నికల్లో ఏ రాజకీయ పార్టీ అయితే జనాభా ప్రకారం బీసీలకు సీట్లు కేటాయిస్తుందో వారికి మద్దతు తెలుపుతామని తెలిపారు. కార్యక్రమంలో కర్ణాటక ప్రతినిధి అశోక్ ఆనంద్ యాదవ్, అండమాన్ నికోబార్ దీవుల ప్రతినిధి మాణిక్యాల యాదవ్, మురళీకష్ణ యాదవ్, అశోక్ సామ్రాట్ యాదవ్, దంపూర్ భాస్కర్ యాదవ్, శీను యాదవ్, శరత్ యాదవ్, ముని తదితరులు పాల్గొన్నారు.

అమ్మభాష అమృతం..!

ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం

మహిళా జూనియర్ కళాశాలలో

పాకాలలో...

పుత్తూరు లో..

సత్యవేడులో ..

పద్మావతి కళాశాలలో..

వడమాలపేటలో..

ప్రజాశక్తి-క్యాంపస్: శ్రీ పద్మావతి మహిళా జూనియర్ కళాశాలలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.భువనేశ్వరి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతిబిడ్డ అమ్మను కాపాడుకున్నట్టే మాతభాషను కాపాడుకోవాలని.. మనుగడ కోసం కోసం ఇతర భాషలు నేర్చుకోవడం తప్పుకాదని..వాటి ప్రభావం మాతభాషపై పడకుండా చూసుకోవాలన్నారు. ఎస్వీ ఆర్ట్స్ కళాశాల తెలుగు విభాగాధిపతి డాక్టర్ భీమన్న మాట్లాడుతూ యునెస్కో 1999 ఫిబ్రవరి 21న అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవంగా ప్రకటిస్తే, 2000 సంవత్సరం ఫిబ్రవరి 21 నుంచి అమల్లోకి వచ్చిందని తెలియజేశారు. విశ్రాంత తెలుగు అధ్యాపకురాలు డాక్టర్ ప్రేమావతి మాట్లాడుతూ భాష ఉనికిని కాపాడుకోవడం అందరి కర్తవ్యమని ఆనాడే విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్, మహాత్మా గాంధీ, కొమర్రాజు లక్ష్మణరావు మొదలైన వారు తెలియజేశారని తెలిపారు. కళాశాల తెలుగు విభాగం అధ్యాపకులు డా.ఎ.జయమ్మ, వి.మునేంద్ర, డా.బి.కల్పన, డా.పి.ప్రసాద్ పాల్గొని విద్యార్థులకు తెలుగు భాష ప్రాముఖ్యతని, పద్యం గొప్పతనాన్ని తెలియజేశారు.

అనంతరం తెలుగు కవులను స్మరించుకున్నారు. కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పాకాల: మాతభాషను చక్కగా నేర్చుకుంటే ఏ భాషనైనా అనర్గళంగా మాట్లాడవచ్చని.. మాతభాషను మరిస్తే తల్లిని మరిచినట్లేనని కవి పత్తిపాటి రమేష్‌నాయుడు అన్నారు. మంగళవారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా స్థానిక దమలచెరువు ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమెరికాలోని సిలికానాంధ్ర విశ్వవిద్యాలయంలో 70 వేల మంది విద్యార్థులకు తెలుగులో విద్యా బోధన జరుగుతోందన్నారు. అలాగే మండలంలోని పలు పాఠశాలల్లో తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజు, ఉపాధ్యాయులు చంద్రశేఖర్‌నాయుడు, రఘునాథ్‌బాబు, సుబ్రహ్మణ్యం, శ్రీధర్, విజయమోహన్, సుధాకర్, జ్యోతి, యూసఫ్, చిన్నస్వామి పాల్గొన్నారు.

పుత్తూరు టౌన్ : తల్లికి ఎంత గౌరవం దక్కాలని మనం ఆశిస్తామో.. మాతృభాషకు అంతే గౌరవం దక్కాలని పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసన్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు డాక్టర్ పి కుమారి నీరజ మాట్లాడుతూ వ్యక్తిత్వ వికాసంలో మాతృభాషదే మొదటి స్థానమన్నారు. విద్యార్థులకు వివిధ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో అధ్యాపకులు వీరయ్య, విష్ణు ప్రకాష్, నరసింహులు, వరలక్ష్మి, హరిబాబు, సాయి వెంకటేష్, కృష్ణయ్య, నరసింహులు, వాణిశ్రీ, దేవకి, విద్యార్థులు పాల్గొన్నారు.

సత్యవేడు: మాతృభాషను పరిరక్షించుకోవడం ప్రతిఒక్కరి కర్తవ్యమని ప్రిన్సిపల్ సురేష్‌బాబు అన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంగ్ల భాష మోజులో పడి అమ్మ భాషను మరవరాదన్నారు. తెలుగు అధ్యాపకులు వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపల్ శామ్యూల్ అరవింద్, అధ్యాపకులు హన్నా, హరి ప్రసాద్, మురళీ, మోహన్, ఢిల్లీ ప్రసాద్, రవిశంకర్, కీర్తి, ఎస్.హరిప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.

రేణిగుంట: 'రెడ్ బుక్ డే' సందర్భంగా సాహితీ ప్రవంతి కన్వీనర్ వెంకటరమణ, విశ్రాంత ఉపాధ్యాయురాలు రమాదేవి అధ్వర్యంలో మంగళవారం రేణిగుంట బీసీ హాస్టల్‌లో విద్యార్థులతో కలసి "శ్రీశ్రీ మహాప్రస్థానం" కవితలను చదివించారు. 'మాతృభాషా దినోత్సవం' సందర్భంగా రేణిగుంట బాలికల ఉన్నత పాఠశాలలో శ్రీశ్రీ కవితలను చదివి వినిపించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పుత్తూరు టౌన్ (వడమాలపేట): అమృతం కన్నా మధురమైనది అమ్మ భాష అని తెలుగు ఉపాధ్యాయులు ఏపీ రంగయ్య పేర్కొన్నారు. ఎస్వీపురం ప్రభుత్వ పాఠశాలలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పిల్లలకు వ్యాసరచన, చిత్రలేఖన, వక్తృత్వ పోటీలను నిర్వహించి విజేతలకు మహుమతులు అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుదర్శనం, సూర్య ప్రకాష్, కోమలరాణి పాల్గొన్నారు.

క్యాంపస్: శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ, పీజీ కళాశాల, తెలుగు విభాగం మంగళవారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.మహదేవమ్మ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ మాతభాషపై మమకారాన్ని పెంచుకోవాలన్నారు. మన భాషపై పట్టు సాధించినప్పుడు ఏ భాషనైనా సులువుగా నేర్చుకోవచ్చన్నారు. మహిళా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అధ్యాపకులు డాక్టర్ వై. సుభాషిణి, కళాశాల తెలుగు విభాగాధిపతి డాక్టర్ కష్ణవేణి, తెలుగు అధ్యాపకులు డాక్టర్ కస్తూరి, డాక్టర్ శోభ, డాక్టర్ గురవారెడ్డి, డాక్టర్ అన్నమ్మ, విద్యార్థినులు పాల్గొన్నారు.

జీవన నైపుణ్యాలపై అవగాహన అవసరం

ప్రజాశక్తి-క్యాంపస్: శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో మొదటి సంవత్సరంలో ప్రవేశం పొందిన విద్యార్థులకు జీవన నైపుణ్యాలపై మంగళవారం ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియంలో అవగాహన సదస్సు నిర్వహించారు. వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య ఎన్.రజనీ మాట్లాడుతూ న్యాక్ -ఎం గ్రేడ్ విశ్వవిద్యాలయంలో చదవడం విద్యార్థులకు గర్వకారణమన్నారు. విద్యార్థులకు మెరుగైన అవకాశాలు కల్పించే నిమిత్తమై మహిళా విశ్వవిద్యాలయం జాతీయంగా, అంతర్జాతీయంగా పేరు గాంచిన అనేక సంస్థలతో ఎంవోయూ ఏర్పాటు చేసుకుంటుందన్నారు. క్రైమ్ బ్రాంచ్ అడిషనల్ ఎస్పీ విమలకుమారి మాట్లాడుతూ సైబర్ నేరాల బారిన పడకుండా తమను తాము రక్షించుకోవడం గురించి మాట్లాడారు. ఆన్లైన్లో పరిచయాలతో కొత్త వ్యక్తులతో ప్రేమ మాయలో పడి బంగారు భవిష్యత్తు పాడు చేసుకోవద్దని హితవు పలికారు. సోషల్ సైన్సెస్ డీన్ ప్రొఫెసర్ అనురాధ మాట్లాడుతూ జీవన నైపుణ్యాల ద్వారా తమను తాము శక్తివంతం చేసుకుని, ఉన్నత శిఖరాలు అధిరోహించి వారి కలలను సాకారం చేసుకోవాలని కోరారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన స్కూల్ ఆఫ్ సైన్సెస్ డీన్ ప్రొఫెసర్ సుజాత శాస్త్రీయ దక్పథాన్ని పెంపొందించే అన్ని రకాల సౌకర్యాలు అత్యాధునిక ప్రయోగశాలలు విద్యార్థులకు అందుబాటులో ఉన్నాయన్నారు. ఎస్పి సుమతి మాట్లాడుతూ ఆడపిల్లలు, దిశ యాప్ గురించి అవగాహన ఏర్పరచుకొని ఆపద సమయంలో తమని తాము రక్షించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అడ్మిషన్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ సువర్ణలతాదేవి, స్టూడెంట్ అఫైర్స్ డీన్ ప్రొఫెసర్ శారద, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉపాధి పనుల తనిఖీ

ప్రజాశక్తి-దొరవారిసత్రం : దొరవారిసత్రం మండల పరిధిలోని నేలపట్టు గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనులను మంగళవారం ఎంపీడీవో సింగయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. కూలీలలకు, ఉపాధి సిబ్బందికి సూచనలు చేశారు. ఉపాధిహామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డీసీసీబీ బ్యాంకులో బంగారు రుణాలు

ప్రజాశక్తి-యర్రావారిపాలెం: మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం బ్యాంకులో మండల ప్రజల సౌకర్యార్థం బంగారు నగలపై తక్కువ వడ్డీకి గోల్డ్ లోన్ ఇచ్చే దిశగా బుధవారం ఘనంగా ప్రారంభిస్తున్నట్లు ఆ బ్యాంకు ఛైర్మన్ భూమిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. ప్రారంభోత్సవానికి తిరుపతి రూరల్ ఎంపీ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి హాజరవుతారని పేర్కొన్నారు. సహకార బ్యాంకు ఖాతాదారులు, రైతులు, ప్రజలు ప్రారంభోత్సవానికి ఆహ్వానిస్తున్నామని కోరారు.

పశువులకు ఉచిత వైద్యం

ప్రజాశక్తి- పిచ్చాటూరు: అడివికొడియంబేడు పంచాయతీలో పశుసంవర్ధకశాఖ వైద్యాధికారి డాక్టర్ మంజుల ఆధ్వర్యంలో పశువులకు ఉచిత వైద్య సేవలు అందించారు. 25 పశువులకు గర్భకోశ చికిత్సలు, 45 పశువులకు సాధారణ చికిత్స, 130 పశువులకు మందు పిచికారీ చేశారు. సహాయకులు నాగేంద్ర , విజయ్ కుమార్, గోపాలమిత్ర మోహన్ పాల్గొన్నారు.

'పై ఆఫ్ ద సర్కిల్' గ్రంథం ఆవిష్కరణ

ప్రజాశక్తి-క్యాంపస్: ఎస్వీయూ పూర్వవిద్యార్థి, విశ్రాంత అధ్యాపకులు అయిన డాక్టర్ సర్వజగన్నాథరెడ్డి రాసిన " పై ఆఫ్ ద సర్కిల్" గ్రంథాన్ని ఉపకులపతి ఆచార్య కె. రాజారెడ్డి మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విసి మాట్లాడుతూ 1966-68 లో జవాలజీ పిజి డిగ్రీ సాధించి జువాలజీ ప్రభుత్వ అధ్యాపకులుగా స్థిరపడ్డ సర్వ జగన్నాథ రెడ్డి గణితశాస్త్రంలో లోతైన పరిశోధనలు చేసి ఇప్పటికి 26 సంపుటాలను ప్రచురించినందుకు వారిని అభినందించారు. వారు విశ్వ విద్యాలయ పూర్వ విద్యార్థిగా ప్రతిభ, ప్రాధాన్యత ప్రదర్శించారని కొనియాడారు. సర్వ జగన్నాథ రెడ్డి బహుముఖ ప్రజ్ఞాశాలి అని, తెలుగులో వారు రాసిన పద్య సాహిత్యంపై ఎస్వీయూ తెలుగు శాఖలో పరిశోధన జరిగింద న్నారు. ఎస్వీయూకు పెద్ద రాతిగుండును (ప్రకాశం భవనం ఎదురుగా ఉంది) బహూకరించడంతో పాటు రూ.లక్ష అందించారని తెలిపారు. వారు ప్రచురిస్తున్న ఆ గణిత పరిశోధనలను ప్రపంచ వ్యాప్తంగా 296 మంది రెఫరెన్స్ గా ఉపయోగించుకున్నారని పేర్కొన్నారు.

ప్రజలకు అందుబాటులో గృహసారథులు

ప్రజాశక్తి-ఓజిలి: గృహసారథులు ప్రజలకు అందుబాటులో ఉండాలని.. సచివాలయం కన్వీనర్లు ఎన్నికల విజయాలకు తోడ్పాటు అందించాలని సూళ్లూరుపేట నియోజకవర్గం శాసనసభ్యులు కిలివేటి.సంజీవయ్య అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం సాయంత్రం కోఆప్షన్ సభ్యుడు, జేసీఎస్ మండల.కన్వీనర్ షేక్. ఖాదర్ బాషా ఆధ్వర్యంలో సచివాలయ కన్వీనర్లు, గృహసారథుల పరిచయ వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా పేదలకు అందుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. ప్రతిపక్ష హోదాలో నవరత్నాలు అనే తొమ్మిది హామీలు ఇచ్చి ప్రభుత్వం ఏర్పడ్డాక మూడున్నర సంవత్సరాలలో 98 శాతం హామీలను అమలుపరిచిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దక్కిందని తెలియజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ గడ్డం.అరుణరెడ్డి, జడ్పీటీసీ సభ్యులు గుంటమడుగు రవీంద్రరాజు, సొసైటీ అధ్యక్షులు రాజారాంరెడ్డి, ఉచ్చూరు శోభారాణి, ముమ్మడి సుబ్బారావుయాదవ్, దేశిరెడ్డి మధుసూదన్ రెడ్డి, పాదర్తి హరినాథ్ రెడ్డి, ఉచ్చూరు హరినాథ్‌రెడ్డి, గుడ్లవెంకట్, ఎంపీటీసీలు , సర్పంచులు , నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సీఆర్ఎస్‌లో ముగిసిన క్రికెట్ పోటీలు

ప్రజాశక్తి- రేణిగుంట: సీఆర్ఎస్‌లో స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్రికెట్ వెస్ట్ కాలనీ మైదానంలో జరిగిన క్రికెట్ పోటీలు మంగళవారం ముగిశాయి. గెలుపొందిన వారికి సీఆర్ఎస్ చీఫ్ వర్క్‌షాప్ మేనేజర్ దేవ సహాయం బహుమతులు అందించారు. సౌత్ సెంట్రల్ రైల్వే సీసీఎస్‌సీఆర్ఎస్ బ్రాంచ్ డెలిగేట్ నరేంద్ర కుమార్ తన సొంత నిధులతో రన్నర్స్, విన్నర్స్‌కు మెడల్స్ ఇచ్చారు. మజ్దూర్ యూనియన్ సెక్రటరీ సురేందర్ రెడ్డి, అధికారులు స్పోర్ట్స్ ఆఫీసర్ ఉదయ్ కిరణ్, స్పోర్ట్స్ సెక్రటరీ గుణశేఖర్, కార్మిక సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా సీఎం సహాయనిధి మంజూరు



ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: కుల మతాలు, పార్టీలకతీతంగా సీఎం సహాయనిధి మంజూరు చేయిస్తున్నామని రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి ఆర్.కె.రోజా అన్నారు. మంగళవారం నగరిలోని పార్టీ కార్యాలయంలో నింద్ర మండలం ఎలకాటూరు గ్రామానికి చెందిన కైలాసంరెడ్డి అనారోగ్యంతో చికిత్స పొందాడు. దీంతో ఆయనకు ముఖ్యమంత్రి సహాయ నిధులు మంజూరైన రూ.50 వేల చెక్కును రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ఆర్కే రోజా అందించారు. మంత్రికి కైలాసరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ దీప, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రామకృష్ణాపురంలో గృహనిర్మాణాలు వేగవంతం

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: పుత్తూరు మండలంలోని రామకృష్ణాపురం పంచాయతీ సదాశివ గిరిజన కాలనీ సమీపంలోని జగనన్న కాలనీలో గృహ నిర్మాణాలు వేగవంతంగా జరుగుతున్నాయని హౌసింగ్ ఏఈ సురేంద్ర అన్నారు. మంగళవారం ఆయన జగనన్న కాలనీని సర్పంచ్ విరిత దేవేంద్రరెడ్డితోపాటు పరిశీలించారు. కార్యక్రమంలో ఇంజినీరింగ్ అసిస్టెంట్ అనుదీప్, వైసీపీ నాయకుడు దేవేంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF ADDITIONAL SUBORDINATE JUDGE AT PONNERI
M.C.O.P No : 632 OF 2017
Sivaiah ....Pititioner
Vs
1.V. Eswari
2.The Oriental Insurance Co. Ltd.,
..... Respondents
To
R1. V. Eswari,
W/o Kumar,
No. 11-78B, N.G.O. Colony,
Puttur-517583 Andhra Pradesh
....For 1st Respondent
PAPER PUBLICATION
Please take notice that the above **M.C.O.P No : 632 / 2017** has been posted for your appearance on **21.03.2023** before the Additional Subordinate Judge at Ponneri. Hence you are requested to appear before the Hon'ble court on **21.03.2023** at about **10.30A.M** failing which you will be set exparte and the case will be decided on merits.
Hg: 21.03.2023
K. HARIBABU M.A., B.L.,
G. LOGU, M.A., B.L.,
Counsel for Petitioner

IN THE COURT OF PRINCIPAL SUBORDINATE JUDGE AT PONNERI
M.C.O.P No: 125 OF 2018
Gajendran ....Pititioner
Vs
Aranati Rajeswari & Another
..... Respondents
To
Aranati Rajeswari
W/o Srinivasa Reddy,
D.No.1/99, Chiyyapadu Village,
Chiyyapadu Mandal,
Cudappa Dist. Andhra Pradesh- 516355
....For 1st Respondent
PAPER PUBLICATION
Please take notice that the above **M.C.O.P. No : 125 OF 2018** have been posted for your appearance on **07.06.2023 at 10.30A.M.** before the Hon'ble Principal Subordinate judge at Ponneri. Hence you (or) your Pleader to appear before the Hon'ble Principal Sub Ordinate Judge at Ponneri on that day. Failing which you will be set Ex-Parte and the case will be decided on merits
Hg: 07.06.2023
K. HARIBABU B.Sc., B.L.,
G. LOGU, M.A., B.L.,
Counsel for Petitioner

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE PUTTUR
L.A. No: 160 / 2022, A.S No. / 2022
D. Mohanbabu & Others ....Pititioner/Applicants
Vs
S.Yugandhar and Others ..... Respondents
I.A Notice to Respondent No.1
Address of Respondent No.1
S. యుగంధర్,(R1),
S/o Late S.మునిరత్నం, చింతకాల్వ గ్రామం, పత్తిపుత్తూరు గ్రామం, పోస్టు, వడమాలపేట మండలం, తిరుపతి జిల్లా, A. P.
పైకనిన పిటీషన్‌లో కోర్టు మొదటి ప్రతివాది హాజరు నిమిత్తం పై కేసు 01.03.2023 తేదికి వాయిదా వేసి వున్నారు. కావున నీవు స్వయముగా గాని లేక వకీలు ద్వారా గానిపై కేసు నిమిత్తం పైకోర్టు ముందు ఉదయం 10.30A.M పైకనిన తేదిన హాజరు కావలెను. అట్లు హాజరుకాని యెడల పైకేసు మీ పరోక్షము తీర్మానించబడునని తెలియజేయడమైనది.
ఇట్లు,
N. PADMANABHAM, B.A., B.L.,
ADVOCATE
Tirupati, Cell :9030787739

IN THE COURT OF ADDITIONAL SUBORDINATE JUDGE AT PONNERI
M.C.O.P No : 58 / 2021
Agnidevan ....Pititioner
Vs
1.Nanda Kumar
2.The National Insurance Co. Ltd
..... Defendant
To
Nanda Kumar, S/o Subbarama Naidu,Karur Tada, Nellore City, Nellore Dist, Nellore, Andhra Pradesh-524001. ....For 1st Respondents
PAPER PUBLICATION
Please take notice that the above **M.C.O.P No : 58 of 2021** have been posted for your appearance on **28.03.2023 at 10.30 A.M** before the Hon'ble Additional Sub Ordinate Judge at Ponneri. Hence, you (or) your Pleader to appear before the Hon'ble Additional Sub Ordinate Judge at Ponneri on that day. Failing which you will be set Ex-Parte and the case will be decided on merits.
Hg: 28.03.2023
MSLR ASSOCIATION
G. LOGU, M.A., B.L.,
S. SUTHISH, B.COM., LLB.,
Counsel for Petitioner

IN THE COURT OF ADDITIONAL SUBORDINATE JUDGE AT PONNERI
M.C.O.P No : 280 OF 2018
Madhan raj ....Pititioner
Vs
1.Bathina Dasaradhaiah
2.The Royal Sundaram Alliance Co. Ltd
..... Respondents
To
R1.Bathina Dasaradhaiah,
S/o Ramaiah, Utchuru Village & Post, Doravarisatram MD, Nellore Andhra Pradesh-524123 ....For 1st Respondent
PAPER PUBLICATION
Please take notice that the above **M.C.O.P No : 280 / 2018** has been posted for your appearance on **31.03.2023** before the Additional Subordinate Judge at Ponneri. Hence you are requested to appear before the Hon'ble court on **31.03.2023** at about 10.30A.M failing which you will be set exparte and the case will be decided on merits.
Hg: 31.03.2023
MSLR ASSOCIATION
G. LOGU, M.A., B.L.,
S. SUTHISH, B.COM., LLB.,
Counsel for Petitioner

IN THE COURT OF ADDITIONAL SUBORDINATE JUDGE AT PONNERI
M.C.O.P No : 72 OF 2017
UdayaKumar ....Pititioner
Vs
1.Baskar
2.The United India Insurance Co. Ltd.,
..... Respondents
To
R1. Baskar
S/o Krishnamurthy,
No. 41-2-80, Post Office Road,
Krishnalanka, Vijayaawada,
Andhra Pradesh-520013. ....For 1st Respondent
PAPER PUBLICATION
Please take notice that the above **M.C.O.P No : 72 / 2017** has been posted for your appearance on **21.03.2023** before the Additional Subordinate Judge at Ponneri. Hence you are requested to appear before the Hon'ble court on **21.03.2023** at about 10.30A.M failing which you will be set exparte and the case will be decided on merits.
Hg: 21.03.2023
J.S.V.S. SARVESWARA RAO, M.A., B.L.,
G. LOGU, M.A., B.L.,
Counsel for Petitioner

IN THE COURT OF PRINCIPAL SUBORDINATE JUDGE AT PONNERI
M.C.O.P No : 823 / 2017
Ramesh @ Konda Ramesh ....Pititioner
Vs
1.Pasupulety
2.The New India Assurance Co. Ltd
..... Respondents
To
R1.Pasupulety S/o Ragu Ramudu,
D.No.40-1, 124, Chandramouli puram, Vijayawada, Vijayawada Urban, Andhra Pradesh-520010 ....For 1st Respondent
PAPER PUBLICATION
Please take notice that the above **M.C.O.P No : 823 / 2017** has been posted for your appearance on **15.03.2023** before the Principal Subordinate judge at Ponneri. Hence you are requested to appear brfore the Hon'ble court on 15.03.2023 at about 10.30A.M. failing which you will be set experte and the case will be decided on merits.
Hg: 15.03.2023
MSLR ASSOCIATION
G. LOGU, M.A., B.L.,
S. SUTHISH, B.COM., LLB.,
Counsel for Petitioner